# అధైర్యపడకండి.. అండగా ఉంటా

- బీఆర్ఎస్‌తోనే రైతులకు భరోసా
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కటిక చీకటే..
- ఈటల తట్టెడు మట్టి పొయ్యలేదు
- సీఎం కేసీఆర్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు
- హుజూరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగరేద్దాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి
- వీణవంక మండలంలో ఎన్నికల ప్రచారం

వీణవంక, నవంబర్ 21: 'సీఎం కేసీఆర్ అంటేనే రైతు పక్షపాతి. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడం జరిగింది. ఇంకా రుణమాఫీ కాని రైతులు ఎవ్వరూ అధైర్య పడొద్దు. నేను అండగా ఉంటా' అని మండలి విప్, ఎమ్మెల్సీ, హుజూరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామకృష్ణాపూర్, మామిడాలపల్లి, ఇప్పలపల్లి, ఎలుబాక, గంగారం, బొంతుపల్లి, కిష్టంపేట, లస్మక్కపల్లి, పోతిరెడ్డిపల్లి, కొండపాక, హిమ్మత్‌నగర్‌లో మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్లు, ఒగ్గుడోలు , కోలాటం కళాకారుల నృత్యాలు, మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 90శాతం మంది రైతులకు రుణమాఫీ అయిందని, మిగతా రైతులు అధైర్యపడొద్దని, అవసరమైతే ఎన్నికల తర్వాత తన ఇంటికి వచ్చి కలవొచ్చని, రైతురుణమాఫీ చేయించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. కల్లబొల్లి మాటలు చెప్పేవారి మాటలు నమ్మొద్దని, రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కటిక చీకటిలో మగ్గాల్సి వస్తుందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు రైతులను, పేదలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎమ్మెల్యేగా ఈటల రాజేందర్ ఏడు సార్లు గెలిచి హుజూరాబాద్ నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని, బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచి రెండేండ్లు అయినా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తేలేదని, నియోజకవర్గంలో తట్టెడు మట్టి పని కూడా చేయలేదన్నారు. 15 ఏండ్లుగా ప్రజల మధ్యలో ఉంటున్న తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే రూ.వెయ్యి కోట్లు తెచ్చి అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. ఎన్నికల్లో హుజూరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాల-సాదవరెడ్డి, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత-శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ గంగాడి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు వీరారెడ్డి, సర్పంచ్‌లు మ్యాకల సమ్మిరెడ్డి, బండ సుజాత-కిషన్‌రెడ్డి, కాంతారెడ్డి, పింగిలి కోమాల్‌రెడ్డి, చదువు లక్ష్మి-మహేందర్‌రెడ్డి, బండారి ముత్తయ్య, దాసారపు సుజాత-లక్ష్మణ్, ఎంపీటీసీలు మూల రజిత-పుల్లారెడ్డి, చదువు స్వరూప-నర్సింహారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు దరిపెల్లి రవీందర్, శ్రీనివాస్, భూమయ్య, నాయకులు ముదుగంటి శ్యామ్‌సుందర్‌రెడ్డి, మధురెడ్డి, రాజకొమురయ్య, దాసారపు శంకర్, ముత్యాల శంకర్, రాజిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రభాకర్, జక్కు నారాయణ, జితేందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.



రామకృష్ణాపూర్‌లో ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

# బీఆర్ఎస్‌లో కాంగ్రెస్, బీజేపీ నాయకుల చేరిక



పాడి కౌశిక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు

వీణవంక, నవంబర్ 21: బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి వీణవంక మండలంలోని రామకృష్ణాపూర్, మామిడాలపల్లి గ్రామాల్లో ప్రచారం కార్యక్రమాలను జోరుగా నిర్వహిస్తున్నారు. రామకృష్ణాపూర్ సర్పంచ్ మేకల సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ఉప సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు దూడపాక రాజకొమురయ్య బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మామిడాలపల్లిలో ప్రచారంలో కౌశిక్‌రెడ్డి సమక్షంలో మండలంలోని వెల్బాక, గంగారం, మామిడాలపల్లికి చెందిన 50మంది కాంగ్రెస్, బీజేపీ యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పాడి కౌశిక్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. నాయకులు అప్పని హరీశ్, యారకుమార్, కిషన్‌రెడ్డి, పుల్లారెడ్డి, రవీందర్, రాజు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్

కమలాపూర్, నవంబర్ 21: మండలంలోని గూడూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సివిల్ సప్లయ్ కమిషనర్ అనిల్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. రోజూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్మిన ధాన్యం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుపై అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలన్నారు. డీసీవో వసంతలక్ష్మి, డీఎం మహేందర్, డీటీ కృష్ణ, చైర్మన్ సంపత్‌రావు, సీఈవో చోటేమియా, రైతులు ఉన్నారు.

గూడూరులో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర సివిల్ సప్లయ్ కమిషనర్ అనిల్‌కుమార్





హుజూరాబాద్‌లో పీవోలు , ఏపీవోల శిక్షణ తరగతులను పరిశీలించి మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

# ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 21: ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించే ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం హుజూరాబాద్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీవో, ఏపీవోలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది టెండర్ ఓటు, పోల్ ఓట్‌పై కచ్చితమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటరుకు ఎపిక్ కార్డు లేకపోయినా ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదానిని చిరునామాతో సంబంధం లేకుండా అనుమతించి ఓటును సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. పోలింగ్ రోజున ఏవైనా సమస్యలు ఎదురైనట్లయితే వెంటనే సెక్టోరల్ అధికారి దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించినప్పటి నుంచి తన ఓటును సద్వినియోగం చేసుకొని తిరిగి వెళ్లే వరకు ప్రతిఒక్కరూ చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏ పోలింగ్ కేంద్రంలో కూడా ఒక్క ఓటు కూడా దుర్వినియోగం కాకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో హుజూరాబాద్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎస్ రాజు, నోడల్ అధికారి పద్మావతి, హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎస్ సమ్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఏ నిర్మల, శంకరపట్నం తహసీల్దార్ పాల్గొన్నారు.

**Format C-1**
(For candidate to public in Newspapers, TV)

**Declaration about criminal cases**

*(As per the judgment dated 25 th September, 2018 of Hon'ble Supreme Court In WP (Civll)No.536 of 2011(Public Interest Foundation & Ors.Vs.UnionofIndia & Anr.)*

Name and address of Candidate : **KAUSHIK REDDY PADI**
H.No. 1-38, Veenavanka (V) & (M)
Karimnagar District.
Name of the political party : **BHARAT RASHTRA SAMITHI**
Name of the Election : GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023
Name of the Constituency : **31-HUZURABAD**

I **KAUSHIK REDDY PADI,** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal Cases

| Sl. No. | Name of court | Case No. and dates | Status of Cases (s) | Section (s) of Acts concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | 28-Judicla Megistrate Court No. VI, Madurai Tamil Nadu State STC No. 0007028/2022 | STC No. 7028/2022 | PENDING | U/Sec. 499 & 500 of IPC U/s. 200 CRPC Defamation |
| 2 | 1st Addl. Jr. 1st Class Megistrate Huzurabad, Karimnagar District | 327/2020 of Police Station, Huzurabad (Town) Karimnagar District | PENDING | U/Sec. 186, 188, 506 of IPC 3EDA Obstruction of Public Servant |
| 3 | 2nd Addl. Court, Huzurabad, Karimnagar District | FIR No. 72/2017 of PS, Ellandakunta, Karimnagar District | PENDING | U/Sec. 506, 507 of IPC Threatening |
| 4 | 3rd Addl. JFCM, hanmakonda District | FIR No. 511/2017 of Police Station, Subedari, Hanmakonda Dist. | PENDING | U/Sec. 447, 427 of IPC Tress pass, causing Damage |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of court & dates (s) of orders (s) | Description of offence (s) & Punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| NA | NA | NA | NA |